VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd. No. H/VJ47

విశాలాంధ్ర

సంపుటి 26 సంచిక 12 | విజయవాడ 7—5—76 శుక్రవారం | 6 పేజీలు 25 పైసలు

ఉచితంగా పుస్తకం!

మీరు పూర్తిగా ఉచితంగా పోస్టుఖర్చులుకూడ మీకులేకుండా 'జీవమార్గం' అనే అందమైన త్రివర్ణ ముఖచిత్రంతో ఉన్నపుస్తకం కావాలనుకుంటే మీ చిరునామా మాకు వెంటనే తెల్పండి. ఉచితంగా ఆ పుస్తకం మీకు వెంటనే పంపబడుతుంది. ఫార్ కార్నర్స్, పోస్టుబాక్సు 315, విజయవాడ-2

FAR CORNORS

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

ఇదీలోకం



"మీరంటే మీ తెమ్ముడుకి అంత అభిమానమా, మాటి మాటికీ మద్రాసు నుండి వచ్చేస్తున్నాడు?"

"అందుకు కాదే, అక్కడ మందు మీద నిషేధం వుందట, అందుకు."

చీడల నిర్మూలనకు ప్రభుత్వ ఖర్చుతో విమానాలద్వారా మందుల చల్లకం

పచ్చే ఖరీఫ్ పంటకాలంలో నీర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, మే 6

కక్కుచ ఖర్చుతో రైతులు అధిక వ్యవసాయాన్ని సాధించడానికి వీలుగా ఆధునాతన వ్యవసాయ పద్ధతులను, పొదుపు విధానాలను వ్యవసాయ అధికారులు, నిపుణులు రైతులకు బోధించాలని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ కోరారు.

వచ్చే ఖరీఫ్ సీజన్‌లో పంటల తెగుళ్ళ నివారణకు విమానాలద్వారా క్రిమిసంహారక పౌడర్లను చల్లించే ఏర్పాట్లను ప్రభుత్వ ఖర్చుతోనే ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

జూబ్లీ హాలులో రెండు రోజులపాటు జరిగే ఖరీఫ్ పంట సదస్సును ప్రారంభిస్తూ వ్యవసాయ రంగంలో నీటి వినియోగంలో, ఎరువుల వాడకంలో దురాసు తగ్గించుకోవలసిందిగా రైతులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

అవసరమైతే నీటి వాడకంపై రైతులకు, రైతు బిడ్డలకు స్టడీబండ్ ఇచ్చి ఒకటి, రెండు నెలలపాటు ప్రత్యేక శిక్షణ ఇస్తింత వలసి వుందన్నారు.

గడ మూడు సంవత్సరాలుగా ధాన్య వుత్పత్తి గణనీయంగా పెరిగిందని, ధాన్య సేకరణ 74-75 లో 3 లక్షలు టన్నులైతే, 75.76 లో 11 లక్షల టన్నులుదాకా పెరగవచ్చునని ఆయన పేర్కొన్నారు.

రాబోయే ఖరీఫ్ సంవత్సరంలో అధిక ఉత్పత్తికై తీసుకోవలసిన చర్యలనుగురించి ఈ సదస్సు ఆదరణ యోగ్యంగా సూచనలనుచేసి, బాటిని ఈ నెల 11, 12 తేదీలలో జరిగే జిల్లాకలెక్టర్ల సమావేశంలో చర్చిస్తామని ఆయన తెలిపారు.

ఆయకట్టు ప్రాంత అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆయన కోరారు.

వ్యవసాయశాఖ అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు జిల్లా కలెక్టర్లు ప్రభృతులు హాజరైన ఈ సదస్సుకు కేంద్ర పానింగ్ కమీషన్ వ్యవసాయ విభాగ శాఖాధికారి శ్రీ బి శివరామన్ అధ్యక్షత వహించారు.

రాష్ట్ర ప్రభుత్వ రెండవ కార్యదర్శి శ్రీ కె. బి లాల్ వేదిక నలంకరించారు.

వ్యవసాయ పుత్పత్తుల ధరలు తగ్గుతాయని పుత్పత్తికి అయ్యే వ్యయాన్ని తగ్గించుకొని, గిట్టుబాటు ధరను సాధించుకోవచ్చునని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పోకాకావు నేడిక్కడ వుద్ఘాటించారు. సదస్సు ప్రారంభోత్సవ సభలో ప్రతి

(మిగతా 3 వ పేజీలో)



భారతదేశంలో పర్యటిస్తున్న సోవియట్ ఉప ప్రధాని అర్కిపోవ్ విదేశాంగ మంత్రి శ్రీ చావన్‌తో సంభాషిస్తున్నప్పటి దృశ్యం. ఎడమవైపు భారత్‌లో సోవియట్ రాయబారి మాత్వేవ్ వున్నారు

రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్ర జాబితాలో నీరు

శ్రీ జగ్‌జీవన్ రామ్ సుముఖత

న్యూఢిల్లీ, మే 6

రాజ్యాంగాన్ని తగినవిధంగా సవరించటం ద్వారా నీటిని కేంద్ర పరిధిలోకి తెచ్చే ప్రతిపాదనకు తాము అనుకూలమని కేంద్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

వ్యవసాయ మంత్రిత్వశాఖ వద్దంపై మూడురోజులపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

నీటిని జాతీయ సంపదగా పరిగణించాలని చర్చలో పాల్గొన్న పలువురు సభ్యుల సూచనను ప్రస్తావించి ఈ సూచన వివాదగ్రస్తమైనది కాదన్నారు.

ఆహార ఉత్పత్తికి ప్రధాన అవసరమైన జలాలను కేంద్ర పరిధిలోకి తీసుకరావాలన్న ప్రతిపాదనపై రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదిస్తున్నామని, అయితే కొన్ని రాష్ట్రాలు ఈ ప్రతిపాదన పట్ల సుముఖంగా లేవని ఆయన తెలిపారు.

నీటివనరుల వినియోగంపై రాష్ట్రాల మధ్య కనీసం సమన్వయం వుండేటట్లు చూడవలసిందిగా కాను రాష్ట్రాలను గట్టిగా కోరనని చెప్పారు.

తూర్పు ప్రాంతంలో ఉధృతంగా ప్రవహించే కొన్ని నదులు ప్రత్యేకంగా కోసి, గండక్ నదీవ్యవస్థలనుండి ప్రస్తావించి, ఈ నదులనుండి భారత్-నేపాల్‌లు, భారత్-బంగ్లాదేశ్‌లు సర్వస్వర ప్రయోజనం పొందటానికి అంతర్జాతీయ అవగాహన అవసరమని ఆయనన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లో రెండు నదులలోని నీటి వినియోగానికి సంబంధించిన వివిధ అంశాలపై భారత్-నేపాల్‌లు సంకలించటం పట్ల సంతోషాన్ని వ్యక్తంచేస్తూ కోసి, గండక్ నదులకు కూడా ఈ సహకారం విస్తరించగలదన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

బంగ్లాదేశ్‌కు అమెరికా ఆయుధ సరఫరాపై నిషా

లోక్‌సభలో మంత్రి బిపిన్‌పాల్‌దాస్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 6

బంగ్లాదేశ్‌కు అమెరికా ఆయుధ సరఫరాకు సంబంధించిన వరణామాలపై ప్రభుత్వం నిరంతరం నిఘా కలిగి వుంటుందని విదేశాంగశాఖ డిప్యూటీమంత్రి శ్రీబిపిన్ పాల్‌దాస్ నేడు లోక్‌సభలో అన్నాడు

బంగ్లాదేశ్‌కు అమెరికా రవాణా, కమ్యూనికేషన్లకు సంబంధించిన సైనిక సరఫరాలు అందజేసే విషయంపై ఉభయ దేశాల మధ్య చర్చలు జరిగినట్లు అమెరికా అధికార్ల ప్రకటనవల్ల, పత్రికల్లో వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నదని శ్రీదాస్ వివరించారు.

పాకిస్తాన్‌కు అమెరికా 10 కోట్ల డాలర్ల విలువగల ఆయుధాలు సరఫరా చేయవచ్చునన్న వార్తలు కూడా భారత ప్రభుత్వ దృష్టికి వచ్చాయన్నారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఎటువంటి ఆయుధ సరఫరా చేసినట్లయితే ఉపఖండంలో మామూలు సంబంధాల క్రమం దెబ్బతింటుంది కాబట్టి ఈ విషయంలో అమెరికా సంయమనం పాటిస్తుందన్న ఆశాభావం తనకున్నదన్నారు.

ఆల్బేనియా

భారత్‌తో దౌత్య సంబంధాలు పునరుద్ధరించుకునే ఇష్టం ఆల్బేనియాకు ఉన్నట్లు సూచనలేమీ కనిపించడంలేదని మరొక ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలిపారు.

రక్షణదళాలకు బ్యాంకు

రక్షణ దళాలకు సేవింగ్స్ బ్యాంకు సౌకర్యం కల్పించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కమ్యూనికేషన్ల డిప్యూటీ మంత్రి శ్రీ జగన్నాథరావ్‌హాడియా నేడు లోక్‌సభలో తెలిపారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 6

విజయవాడలో నేడు రికార్డు అయిన అత్యధిక ఉష్ణోగ్రత 113 ఫారన్‌హీట్ డిగ్రీలు.

శ్రీ శుక్లా మద్రాస్ రాక

మద్రాసు, మే 6

నగరంలో రెండు రోజులపాటు పరిశీలించే విమిత్రం కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లా నేడిక్కడకు వచ్చారు.

శ్రీ శుక్లా తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చలు జరుపుతారు.

ఈ చర్చల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కార్తికేయన్, హోంశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం కూడా పాల్గొంటారు.

అనంతరం నగరంలోని వివిధ సమాచార శాఖాధికారులతో ఆయన చర్చలు జరుపుతారు. ఈ రోజు ఉదయం రాజభవన్‌లో రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ టి. కుదుపయ్య మూడవరోజు మంత్రి శ్రీ శుక్లాతో సంభాషణలు జరిపారు.

కేత్కర్ పై కేసు కొట్టివేత

పూనా, మే 6

ఒక మరాటీ దిన పత్రిక మాజీ సంపాదకుడు శ్రీ గజానన్ విశ్వనాథ్ కేత్కర్‌పై కేసు కొట్టివేశారు.

మహాత్మా గాంధీని హత్య చేయడానికి వచ్చిన క్షుద్ర విషయం ఆయనకు ముందే తెలిసినప్పటికీ బుద్ధిపూర్వకంగా ఆయన ఆ విషయాన్ని వెల్లడించలేదని ఆయనపై కేసుపెట్టి గత కొద్దికాలంగా విచారణ జరిపారు.

నిజామాబాద్, కొత్తగూడెం, రామగుండం పి.జి. కేంద్రాల్లో

స్థానిక ఉద్యోగ అవసరాలకు అనుగుణంగా కోర్సులు : ఉస్మానియా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, మే 6

రాబోవే విద్యాసంవత్సరం నుండి నిజామాబాద్, కొత్తగూడెం, రామగుండంలలో ప్రారంభించనున్న పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాలలో స్థానిక పుర్యోగ అవసరాలకు అనుగుణమైన కోర్సులను ప్రవేశపెట్టబోతున్నట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎ. జగన్‌మోహన్‌రెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

నిజామాబాద్‌లో ప్రవేశపెడుతున్నవాటిలో అగ్రో ఇండస్ట్రీస్‌కు అవసరమైన భూగర్భశాస్త్రం, మినిరాలజీ, ఇంజనీరింగు, గనులు, ఇతర గ్రామీణ అవసరాలకు అనుగుణమైన కోర్సులు వుంటాయి.

నూతన పద్ధతిలో ప్రథమంగా ప్రవేశపెడుతున్న ఈ కోర్సుల విద్యా విధానం మామూలు పోస్టుగ్రాడ్యుయేషన్ విద్యకు భిన్నంగా కూడా వుంటుందని వైస్ ఛాన్సలర్ ఏర్పాటుచేసిన వార్తాగోష్ఠిలో తెలియజేశారు.

కొత్తగూడెం గనులకు సంబంధించిన ప్రాంతం కనుక అక్కడి పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రంలో భూవిజ్ఞానశాస్త్రం, మినరల్డీ కోర్సులు, రామగుండం కాలేజీలో కెమికల్ టెక్నాలజీని ప్రవేశపెడుతున్నారు.

ఒక్కొక్క కేంద్రానికి రూ 5 లక్షలు చొప్పున ప్రభుత్వం మంజూరుచేయడానికి సమ్మతించిందని శ్రీ జగన్మోహనరెడ్డి వివరించారు.

బి యస్‌సి. (హెల్త్ సైన్స్)

వచ్చే విద్యాసంవత్సరంనుండి మహిళలకు ప్రత్యేకంగా బి ఎస్ సి (హెల్త్ సైన్సు) కోర్సును ప్రవేశపెట్టబోతున్నట్లు వైస్‌ఛాన్సలర్ తెలియజేశారు

జిల్లా కోఠి మహిళాకాలేజీలో 21 మందికి, జంటనగరాలనుండి మరో ఇద్దరికి ఈ కోర్సులకు ఎన్నికచేసి ప్రయోగాత్మకంగా మెడికల్ కాలేజీలో విద్యను నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఇటీవల సమావేశమైన స్టాండింగ్ కమిటీ ఈ కోర్సుకు అవసరమైన నిధులను మంజూరు నిర్ణయించినట్లు తెలిపారు.

నెల్లూరు క్రిస్టియన్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాలు డా॥ చాంది మూడవపై ఏర్పాటు చేస్తున్న ఇలాంటి కోర్సు ప్రపంచంలోనే ప్రప్రథమమైనదని ఆయన అన్నారు.

ఐ. ఎ. యస్. ట్రైనింగ్ సెంటర్

ప్రభుత్వ ఆధ్వర్యాన ఉస్మానియా యూనివర్శిటీలో వచ్చే అక్టోబరు మాసం నుండి ఐ. ఏ యస్. ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు వైస్‌ఛాన్సలర్ వెల్లడించారు.

60 మంది విద్యార్థులకు ప్రవేశావకాశం అరిచే ఈ కేంద్రంలో షెడ్యూల్డు కులం, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులు, ఇతర తరగతుల వారందరికీ అవకాశం వుంటుందని అన్నారు.

ఈ కేంద్రానికి ప్రత్యేకంగా భవనాలను నిర్మించడానికి యూనివర్శిటీ పరిశీలిస్తున్నదని తెలియజేశారు.

అగస్టు 1 నుండి విద్యా సంవత్సరం ప్రారంభం

ఉస్మానియా యూనివర్శిటీ వచ్చే విద్యా సంవత్సరం ఆగస్టు మొదటి తేదీనుండి ప్రారంభమవుతుందని వైస్ - ఛాన్సలర్ శ్రీ జగన్మోహనరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

ప్రస్తుత విద్యా సంవత్సరం చివరి పనిదినం సందర్భంగా వైస్ - ఛాన్సలర్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పై విషయాన్ని తెలియజేశారు.

గత కొంతకాలంగా అస్వస్థతగావున్న విశ్వవిద్యాలయ పరీక్ష నిర్వహణ ఈ సంవత్సరం ఏప్రిల్‌నాటికి పూర్తిచేయాలిగి, యథాస్థితికి చేరుకోగలిగామని ఆయన వివరించారు.

డిగ్రీ చివరి సంవత్సరం పరీక్ష వలితాలు ఈనెల చివరిలోగా ప్రకటించబడతాయని, అన్నారు.

ప్రయోగాత్మకంగా నిర్వహించిన పరీక్ష వలితాలను కంప్యూటర్ ద్వారా నిర్వహిస్తున్నట్లు శ్రీ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.

వచ్చే సెప్టెంబరునుండి అన్ని పరీక్ష వలితాలను కంప్యూటర్ ద్వారానే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

డిగ్రీ కోర్సుల ప్రవేశాలకై నిర్వహించిన ప్రవేశ పరీక్షలపై వచ్చిన అనేక ప్రశ్నలకు సమాధానంగా "విద్యార్థుల ప్రవేశాన్ని నిరోధించడం మా ఉద్దేశ్యంకాదు. న్యాయమైన విద్యార్థులందరికీ ప్రవేశం కల్పించడం మా లక్ష్యమని" వైస్-ఛాన్సలర్ ప్రకటించారు.

ఉస్మానియా యూనివర్శిటీ ప్రాంతంలో డిగ్రీ కోర్సు చదివే వారికి 20 వేల సీట్లు వున్నాయి.

ప్రవేశ పరీక్షల నిర్వహణలో లోపాలు, డిగ్రీ అంతర్విశ్వవిద్యాలయ పరీక్ష వలితాలు తదితరాలపై ఆధారపడి వుందని శ్రీ జగన్మోహనరెడ్డి

దౌత్య సంబంధాలపై భారత్ - పాక్ చర్చలు

ఇస్లామాబాద్‌లో మే 12 నుండి 14 వరకు

హైదరాబాద్, మే 6

కనీసం 50 మంది కార్మికులు పని చేస్తున్న పారిశ్రామిక సంస్థ మూతపడే సందర్భంలో దానిని ప్రభుత్వం స్వాధీన పరచుకోవాలని, కొన్ని ప్రత్యేక పరిస్థితులలో యోగ్యాయోగ్యతలబట్టి 50మందికితక్కువగా పనిచేసే సంస్థలు మూతపడినట్లయితే వాటిని స్వాధీనపరచుకునే విషయాన్ని పరిశీలించవచ్చునని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య సూచించారు.

పరిశ్రమలమంత్రి శ్రీ బిసిరెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగిన మంత్రివర్గ ఉపసంఘ సమావేశంలో ప్రసంగిస్తూఆయన పై విధంగా అన్నారు.

మూసివేయబడిన పారిశ్రామిక సంస్థ పెట్టుబడి అయిదు లక్షలకంటె తక్కువగా వుంటేనే వాటిని స్వాధీనపరచుకోవాలని, ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందనే ఉద్దేశంతో ఉద్దేశ పూర్వకంగా పరిశ్రమల నిర్వహణలో జరిగే అవక తవకలను వివరించేందుకు తద్వారా ప్రకారం వాటిని స్వాధీనపరచుకోవాలని ఆయన అన్నారు.

వేతనసంఘ సిఫార్సులు అమలు, వేతనాలు క్రమంగా చెల్లింపు జరిగేట్లు చూచేందుకు మొబైల్‌కోర్టులను త్వరలో ప్రవేశపెట్టనున్నట్లు, ఇందుకు సంబంధించినోటిఫికేషన్ జారీచేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

యూసఫ్‌గూడాలోని అమరపరిశ్రమల కిష్టణా సంస్థ 2000 వత్తరాలకు సంబంధించిన వివరాలను రూపొందించిందని తెలిపారు. దేశచిన్న పారిశ్రామికవేత్తల అవసరాలను దృష్టిలో వుంచుకొని ఈ సంస్థ చేసిన కృషిని ఆయన అభినందించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాలను పరిశీలించి యువకులకు ఉపాధి కల్పించేందుకు చర్యలుతీసుకోవడతాయని ఆయన చెప్పారు.

బంగ్లా ప్రతినిధి వర్గం రాక

కలకత్తా, మే 6

వరకట్న సమస్యపై చర్చలు జరపడానికి 8 మంది పత్రికలు గల బంగ్లాదేశ్ ప్రతినిధి వర్గం నేడు కలకత్తా చేరుకుంది.

ఇరోపన్, వరదల నిరోధక సమస్యలపై బంగ్లా అధ్యక్షుని సలహాదారు టి. ఎం అల్వాస్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్నారు.

చర్చల్లో పాల్గొనే భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి. సి. పరేర్ (జరిగేషన్ మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి) ప్రభృతులు బంగ్లా ప్రతినిధి వర్గానికి స్వాగతం పలికారు.

శ్రీ కోకా సుబ్బారావు మృతి

బెంగుళూరు, మే 6

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు నేటిఉదయం ఇక్కడ గుండెపోటుతో మరణించారు.



ఆయన వయసు 74 సంవత్సరాలు.

ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఆయన తుది శ్వాస వదలినప్పుడు ఆయన ప్రక్కన భార్య, కూతురు, అల్లుడు హనుమంతరావుగారు ఉన్నారు నేటి ఉదయం 7.15 నిముషాలకు ఆయన కన్నుమూశారు.

ఆయన కొన్నాళ్లు మద్రాసు హైకోర్టు జడ్జిగా పనిచేశారు అనంతరం ఆంధ్ర రాష్ట్రం ఏర్పడగానే ఆంధ్ర రాష్ట్రం ప్రప్రథమ న్యాయమూర్తి పదవిని స్వీకరించారు.

ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రప్రథమ ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన తర్వాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయ్యారు.

1967 లో డాక్టర్ జాకీర్ హుస్సేన్‌తో ఆయన రాష్ట్రపతి పదవికి పోటీచేసి ఓడిపోయారు.

మృతివార్త వినగానే కలకత్తాలోని ఆయన కుమారుడు శ్రీహరేంద్ర పెంటనెవిమానంలో బెంగుళూరు చేరుకున్నారు.

అనేకమంది స్నేహితులు, అభిమానులు వచ్చి అంతిమ శ్రద్ధాంజలి ఘటించారు

సుప్రీంకోర్టు మాజీ జడ్జి హెగ్డే హైకోర్టు

[మిగతా 3 వ పేజీలో]

ముఖ్యమంత్రి సంతాపం

హైదరాబాద్, మే 6

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

న్యాయమూర్తిగా, ప్రధాన న్యాయమూర్తిగా ఆయన తన జీవితాన్ని పౌరుల ప్రాథమిక హక్కుల పరిరక్షణకుత్కృష్ట సేవగా భావించారని అన్నారు.

శ్రీ సుబ్బారావు కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

అవిరి ఇంజన్లపై వాలుగు రకాల స్టాంపులు విడుదల

న్యూఢిల్లీ, మే 5

భారత అవిరి ఇంజన్లపై మే 15 వ తేదీన నాలుగు రకాల స్టాంపులను పోస్టల్ శాఖ విడుదల చేస్తుంది.

వివిధ రంగుల్లో 25 50 100.200 పైసల స్టాంపులు విడుదల అవుతాయి.

పాప్యులర్ ఆటోమొబైల్స్

77/78 జనరల్ పేటర్స్‌రోడ్, మద్రాసు-600 002

టాటా డీజిల్ వాహనాల యొక్క మా అమ్మకపు ధరలు

* 73 ఎం ఎం క్రాంక్‌సాఫ్ట్ స్టాండర్డ్ సైజు భారత్ జినైన్ గ్యారంటీడ్	రు 5025-00	ఒకటికి
* 73 ఎం ఎం మెయిన్ & కనెక్టింగ్‌రాడ్‌బేరింగ్	5250-00	"
010, 020 & 030 క్లినైట్ జినైన్	995-00	సెట్
* ఓల్డ్‌మోడల్ పిస్టన్స్ విత్‌పిన్స్, సర్‌క్లిప్స్ & సిటి రింగ్స్ కంప్లీట్ ఐ పి ఎల్ జినైన్ అన్నిసైజులు	1475-00	సెట్
* ఓల్డ్‌మోడల్ పిస్టన్స్ విత్ పిన్స్, సర్ క్లిప్స్ & క్రోమ్‌రింగ్స్ కంప్లీట్ ఉషా జినైన్ అన్నిసైజులు	1095-00	సెట్
* ఓల్డ్‌మోడల్ సిలిండర్ సైజ్ ఐ పి ఎల్ జినైన్	230-00	సెట్
* 5301 ఓల్డ్‌మోడల్ ఫిస్టన్ రింగ్స్ గాడ్ జినైన్ అన్నిసైజులు	159-50	సెట్
* ఇంజన్ వాల్వ్ ఇన్‌లెట్ & ఎక్జాస్ట్ (12 పీస్‌లసెట్) ఐ పి ఎల్ జినైన్	105-00	సెట్
* ఇంజన్ వాల్వ్‌గైడ్ (12 పీస్‌ల సెట్) ఐ పి యల్ జినైన్	49-50	సెట్
* ఓల్డ్‌మోడల్ గాస్కెట్‌కిట్ ఫుల్ (మేజర్‌సెట్) బాంకొరాయల్/పాయన్/విక్టర్	115-00	సెట్
* క్లచ్‌డిస్క్ డన్‌ఫ్లెక్స్ (రేన్) జినైన్	120-00	ఒకటిరి
* క్లచ్‌డిస్క్ స్ప్రింగ్ టైప్ (ఎఫ్ & ఎస్) ఎ పి ఐ జినైన్	182-50	"
* 1210 కింగ్ పిన్‌సెట్ విత్ టు త్రస్ట్‌వాషర్స్ కంప్లీట్ ఎస్ ఆర్ ఎం టి జినైన్ స్టాండర్డ్ & ఓవర్ సైజెస్	215-00	సెట్
* ఓల్డ్ & న్యూమోడల్ (12 ఎఫ్ ఎం & 14 ఎం ఎం) క్రౌన్ & పినియన్ భారత్ జినైన్	565-00	సెట్
* 1210 క్రౌన్ & పినియన్ భారత్ జినైన్	715-00	సెట్
* 62 మోడల్ (హెవీడ్యూటీ మెయిన్ యాక్సిల్) ఫ్రంట్ బ్రేక్ డ్రమ్ కనరా	190-00	ఒకటికి
* 1210 ఫ్రంట్ బ్రేక్ కనరా	198-00	"
* 1210 రీర్ బ్రేక్ డ్రమ్ కనరా	198-00	"
* ఎం బి /48/2 (1210 ఫ్రంట్ & రీర్) బ్రేక్ లైనింగ్ ఎఫ్ 3 హెచ్ ఫెరోడొ జినైన్ (8 పీస్‌ల సెట్) స్టాండర్డ్	99-50	సెట్
* ఎం బి 48/2 (1210 ఫ్రంట్ & రీర్) బ్రేక్ లైనింగ్ (8 పీస్‌ల సెట్) డన్ జినైన్ స్టాండర్డ్	99-50	సెట్

ఈ ధరలలో అన్నీ పన్నులు చేరియున్నవి. అదనంగా ఇతర చార్జీలు చేస్తాము

అన్నీ నికరమైన ధరలే!

విశాలాంధ్ర

1976 మే 7 శుక్రవారం

గుత్త పెట్టుబడిదార్ల గగ్గోలు

ఉత్పత్తి పెంచే పేరిట, ఎగుమతుల ప్రోత్సాహక చర్యల

పేరిట యింతవరకు పొందిన సౌకర్యాలు, రాయితీలు చాలవన్నట్లుగా అదనపు కోర్కెలను పునరుద్ఘాటిస్తూ భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య యిటీవల జరిగిన మహాసభలో తీర్మానాలు చేసింది పాత అధ్యక్షుడు శ్రీ హరిష్ మహేంద్రా, కొత్తఅధ్యక్షుడు (శ్రీ) అరుణాచలంల ప్రసంగాలు పైవేటురంగం నిర్వహిస్తున్న పాత్రపై అతిశయోక్తులతోకూడిన ప్రశంసా పత్రాల ధోరణిలో కొనసాగాయి. దానితోపాటు ప్రభుత్వం అనుసరిస్తున్న ద్రవ్యోల్బణ నిరోధక విధానాలవల్ల ఆ రంగం ఎదుర్కొంటున్న యిబ్బందులంటూ వున్నవీ, లేనివీ ఓ పెద్ద దండకం ఏకరవుపెట్టి వాటిని సడలించాలని కోరడం జరిగింది.

1956 లో పార్లమెంటుచే పునరుద్ఘాటింపబడిన పారిశ్రామిక విధాన తీర్మానంలో ప్రభుత్వరంగం కీలక పరిశ్రమల్లో ఆధిపత్య స్థాయికి చేరుకునే విధంగా పారిశ్రామికాభివృద్ధి విధానాల లక్ష్యంగా వుండాలన్నది మౌలిక భావన మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ఏటేటా తెగబలిసిపోతున్న గుత్తపెట్టుబడిదారీ వర్గం ఈ విధానాన్ని ఎప్పుడూ ఆమోదించలేదు సరికదా తనకున్న రాజకీయ, ఆర్థిక పట్టుతో ప్రభుత్వ విధానాల అమల్లో వ్యక్తమవుతోన్న ఊగిసలాటలను వినియోగించుకొని తూట్లు పొడవడానికే శాయశక్తులా కుట్రలు చేస్తూ వచ్చింది ఫలితంగా దీర్ఘకాలిక లక్ష్యాలు కలిగి పెద్దఎత్తున పెట్టుబడులు అవసరమైన రంగాలు మినహా యితర్రంగాలు ఈ గుత్త పెట్టుబడిదారీ వర్గం పట్టు అలా కొనసాగుతూనే వుంది.

స్వల్పకాలంలో గరిష్ఠ లాభాలు గడించిపెట్టే వినిమయ పరిశ్రమలపైకే ప్రైవేటురంగం మోజు చూపడం దాని వర్గ నైజమే ముడి సరుకులు, విద్యుత్ సరఫరా, యింకా అనేక విధాల ప్రభుత్వంనుండి రాయితీలను పొంది ఆ ముడి సరుకుల ఉత్పత్తిదార్లను, వినిమయదార్లను రెండు చేతులా దోపిడీచేసే మధ్యదళారీ పాత్రనే ఈ వర్గం నిర్వర్తిస్తోంది. 'సామాజిక ప్రయోజనం'- యింకా ఏదేదో పేర్లుపెట్టి ప్రస్తావించినప్పటికీ ప్రైవేటురంగం - ముఖ్యంగా గుత్త పెట్టుబడిదారీవర్గం - ప్రజలకు, దేశ ప్రయోజనాలకు విరుద్ధమైన విధంగానే వ్యవహరిస్తున్నది. వ్యవసాయోత్పత్తులైన పత్తి, జనుము, చెరుకు పండించే రైతాంగం దుస్థితిని, జౌళి, జూట్, పంచదార పరిశ్రమాధిపతుల దోపిడీని పరిశీలిస్తే ఈ వాస్తవం సుస్పష్ట మవుతోంది.

బ్యాంకుల జాతీయకరణ అనంతరంకూడా పరపతి, రుణ సౌకర్యాల విషయంలో ఈ వర్గానికి పెద్దగా ప్రతిబంధకాలు లేకుండానే సాగింది అయితే గత ఏడాదిగా ద్రవ్యోల్బణ నిరోధక చర్యల్లో భాగంగా యీ విషయంలో కొంత బిగింపు పడేసరికి గుత్త పెట్టుబడిదారీ వర్గాలు గగ్గోలు మొదలెట్టాయి. కార్మిక వర్గం, శ్రమజీవులకు సంబంధించి బోనస్‌లో కోత, కరువు భత్యంలో కొంత నిర్బంధ పొదుపువంటి విధానాలు అనుసరిస్తున్న ప్రభుత్వం పేరికి మాత్రం ఏదో ఒక పేరుతో అనేక రాయితీలను కలుగజేస్తూ వచ్చింది. కంపెనీ లాభాలలో వాటాల పంపిణీపై విధించిన ఆంక్షలను రద్దు చేయడంతో పాటు సుంకాలలో రాయితీలు, లైసెన్సు మంజూరీ నిబంధనల్లో సడలింపులు యితర అనేక చర్యలు ప్రకటించబడ్డాయి.

ఒకవైపు కొరత లున్న సమయంలోనే మాంద్యం వచ్చేసిందని ప్రైవేటు రంగంపై ఆధిపత్యం చెలాయించే బడా పారిశ్రామిక వేత్తలు పెద్ద ప్రచారం మొదలెట్టారు. ఈ బూచిని చూపి యింకా అనేక కొత్త రాయితీలను సాధించుకోడమే దాని అంతరార్థం. ఉత్పత్తి పెంపుదల పేరిట యిటీవల బడ్జెట్‌లోనూ, యితర్రాష్ట్రాల కనిపిస్తున్న ధోరణులుచూస్తే గుత్త పెట్టుబడిదారీవర్గం ఈ ప్రయత్నంలో కొంత మేరకు సఫలమైందనే చెప్పాలి పొందిన రాయితీల వల్ల కలిగిన ఉత్తేజమే "ఫిక్కీ" వార్షిక సమావేశం తీర్మానాలలో వ్యక్తమవుతోంది. మాంద్యం అంటూ వారు పెట్టే గగ్గోలు అంతా తమ దోపిడీ ప్రయోజనాల పరిరక్షణకై చేసే హంగామా అన్నది నిర్వివాదాంశం.

అవలక్షణాలకు ఆలవాలమైన సర్వోదయ గాంధేయ సంస్థలు

—ఢిల్లీ గాంధీ స్మారకనిధి కోశాధికారి వెల్లడి

న్యూఢిల్లీ, మే 6

సర్వోదయంతోసహా గాంధీ సూక్తులను ప్రచారంచేసే సంస్థల్లో దగా, అన్యాయం, కపటం, కుతంత్రాలు తదితర అవలక్షణాలతో నిండివున్నాయని ఒక ప్రముఖ గాంధేయవాది అన్నారు.

ప్రారంభంలో ఈ సంస్థలన్నీ సమాజ సంక్షేమం కొరకు జాతి పునరుజ్జీవనానికి అనేక విప్లవకర కార్యక్రమాలను చేపట్టాయనీ ప్రస్తుతం వాటన్నిటిని అభివృద్ధి విరోధక శక్తులు అవకాశవాదులు స్వార్థ శుక్కులు స్వాధీనం చేసుకున్నారని ఆయన తెలిపారు.

"ఈ సంస్థల్లో ఎక్కువభాగం జాతి విద్రోహ, ప్రభుత్వ వ్యతిరేక ప్రజా అభీష్టాలకు "వ్యతిరేకంగా" పని చేస్తున్నాయని ఆయన అన్నారు.

ఈ సంస్థలన్నీ పని చేసే అనేక మంది ప్రధానమైన పదవుల్లో వుంటూ అవకాశవాదులుగా, కపట, మతతత్వాలను ప్రేరేపించే వారుగా, గాంధీ సిద్ధాంతానికి వ్యతిరేకులుగా పనిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

దేశవ్యాపితంగా వున్నటువంటిగాంధీ సంస్థలు కార్యనిర్వాహకులకు విజ్ఞప్తి చేస్తూ జాతి పునరుజ్జీవనానికి, అభివృద్ధి కార్యక్రమాలకో వాల్గొనాలన్నారు.

అన్ని సంస్థల కార్యనిర్వాహక కమిటీల పునర్నిర్మాణం జరగాలని. సంఘ విద్రోహ శక్తులను అసాంఘికపరులను పని చేయరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

60 లక్షల టన్నుల బఫర్ ధాన్య సేకరణ అవకాశం

లోక్‌సభలో మంత్రి శ్రీ పింథే వెల్లడి

న్యూఢిల్లీ, మే 6

ఈ సంవత్సరం బఫర్ పంటకాలంలో ఎన్నడూ లేనంతగా 60 లక్షల టన్నుల మేరకు ఆహార ధాన్యాల సేకరణ జరుగవచ్చునని భావిస్తున్నట్లు వ్యవసాయాభివృద్ధి స్టేట్ మంత్రి శ్రీ ఎం. వి. పింథె నేడు లోక్‌సభలో తెలియజేశారు.

వ్యవసాయాభివృద్ధిపై జరుగుతున్న చర్చ సందర్భంగా ఆయన ఆహార ధాన్యాలు సేకరించి కొని ధాన్య సేకరణ కార్యక్రమాలు సక్రమంగా కొనసాగుతున్నాయని, ఇప్పటికే 56 లక్షల టన్నులను సేకరించడం జరిగిందని మంత్రి తెలిపారు. జూలై 31 నాటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వద్ద కోటి 30 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు నిల్వ వుండవచ్చునని అంతకుముందు భావించామని, అయితే ఇది కోటి 50 లక్షల టన్నులకు ముంచే అవకాశంవుందని చెప్పారు ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిల్వలలో కోటి 10 లక్షల టన్నుల ధాన్యం నిల్వ వుందని చెప్పారు.

ప్రభుత్వం వద్ద పెద్ద ఎత్తున నిల్వలు వున్నందున ప్రభుత్వరంగ సంస్థలకి అవసరమైన ఆహార ధాన్యాలను ప్రభుత్వం సరఫరా చేయగలదని చెప్పారు.

భూసంస్కరణలు

భూసంస్కరణల అమలు ప్రాధాన్యతను ప్రస్తుతం గుర్తించినంతగా ముందెన్నడూ గుర్తించలేదని చెప్పాడు.

జూన్ నాటికి భూసంస్కరణల అమలు విషయంలో రాష్ట్రాలు గణనీయమైనపురోగతిని సాధించగలవని విశ్వాసం వ్యక్తం చేస్తున్నానని చెప్పారు.

ధరలు

ఉత్పత్తి చేయబడిన వస్తువులతో పోల్చినట్లయితే వ్యవసాయ వస్తువులకే అనుకూలంగా ధరలు వున్నాయనిచెప్పారు 1972-74 మధ్య కాలంలో వ్యవసాయ వుత్పత్తుల ధరలు 80 శాతం పెరిగాయని అన్నాడు ప్రస్తుతం ఈ వస్తువుల ధరలు అగస్టులో 24 శాతం మాత్రమేనని చెప్పారు.

వ్యవసాయ వినియోగాల జాతీయ కమిషన్ సిఫారసుల అమలుకు వ్యవసాయ మంత్రిత్వ శాఖ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు.

రు. 1,000 కోట్ల ఎగుమతులు

1975-76 లో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు రు. 1000 కోట్లకు చేరుకున్నాయని అన్నాడు వక్క, కూరగాయల మార్కెటింగ్ కార్పొరేషన్ ఏర్పాటును గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని చెప్పారు.

ప్రసంగంలోనే వ్యవసాయ రంగంలో శక్తివంతమైన దేశంగా భూపాంద టానికి పనికు తగినన్ని వనరులున్నాయని చెప్పారు.

గత 25 సంవత్సరాలలో వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతి ఘనమైనదని అన్నాడు. ప్రభుత్వం అనుసరించిన విధానాల ఫలితంగానే ఇది సాధ్యపడిందని చెప్పాడు. మొదటి పంచవర్ష ప్రణాళికలో ఆహార ధాన్యాల పంటలు ఉత్పత్తి 6 కోట్ల, 6 లక్షల టన్నులుకాగా, నేడవ ప్రణాళిక నాటికి ఇది 10 కోట్ల 30 లక్షల టన్నులకు చేరుకున్నదని చెప్పాడు. జనాభా పెరుగుదల రేటు ధాన్యం ఉత్పత్తి రేటు దాటి పోయిందని అన్నాడు.

గోధుమ, నూనె గింజల ఉత్పత్తి పెరిగిందని చెప్పాడు.

కేంద్రపరిధిలో వ్యవసాయం

వ్యవసాయాన్ని కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే వుండాలని అంతకు ముందు తర్క సందర్భంగా జనవరి పక్షంలో కోరాడు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ శంకర్ దయాళ్ సింగ్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని కేంద్రప్రభుత్వ పరిధిలోకి తీసుకురావాలని అన్నారు భారతవ్యవసాయ పరిశోధనమండలి పరిపాలనకు సంబంధించి అభినందిస్తూ శ్రీ సింగ్ విద్యావంతులైన నవతరవ్యవసాయాన్ని చేపట్టడాన్ని ప్రోత్సహించాలని కోరాడు. పేద్దలు, నాగలి దరలను తగ్గించాలని కోరాడు.

శ్రీ వి. వెంకటసుబ్బయ్య (కాం) మాట్లాడుతూ నదీ జలాలను జాతీయ సంపదగా పరిగణించాలని, కావేరి ప్రభుత్వాలలో సంప్రదించి ఇందుకు పథకాలు రూపొందించాలని కోరాడు.

అసంపూర్తిగావున్న ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయవలసిన అవసరాలను ఆయన నొక్కి చెప్పారు. వ్యవసాయాభివృద్ధి కేంద్ర పరిధిలోకి తీసుకురావాలన్న అభిప్రాయంతో ఆయన ఏకీభవించడంలేదు

శ్రీ కె. కె. కుమారశంకర్, (కాం) ప్రసంగిస్తూ వరద నివారణ చర్యలను రాష్ట్రాలకు వదలివేయకుండా కేంద్రమే సమగ్రంగా చేపట్టాలని కోరాడు.

ఇరిగేషన్ సౌకర్యాలు అభివృద్ధి చేయడంద్వారా పెద్ద వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని అన్నాడు

శ్రీ వంగ్రిశాస్త్రప్రసాద్ (కాం) మాట్లాడుతూ సాగునీటి లాయకైన భూమిని జాతీయం చేయాలని, భూ సంస్కరణలను త్వరితంగా అమలు పరిచేందుకు పెట్టిదాకిరిని నిర్మూలించేందుకు గ్రామీణ పంచాయితీలను నెలకొల్పాలని కోరాడు

శ్రీ కేశవకంకర్ ప్రసాద్ యాదవ్ (ఇం) ప్రసంగిస్తూ దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుదల వల్ల హర్షం ప్రకటించారు, అయితే సాగుదారులకు తగిన సౌకర్యాలు కల్పించక పోవడంవల్ల నిరాశ నెలకొన్నారు.

మైనర్ ఇరిగేషన్ పథకాలపై వివరమైన దర్యాప్తు: రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, మే 5

రాష్ట్రంలో మైనర్ ఇరిగేషన్ పథకాలపై వివరమైన దర్యాప్తును ప్రారంభించినట్లు ప్రభుత్వం నేడు ప్రకటించింది.

కోస్తా ఆంధ్ర నుండి 4 పథకాలు, రాయలసీమనుండి 3, తెలంగాణా నుండి 7 పథకాలను ప్రభుత్వం దర్యాప్తుకై చేపట్టింది.

కోస్తాఆంధ్రలో శ్రీకాకుళం జిల్లాలో మూడు రిజర్వాయర్లను చేపడతారు. ఇవి పాలకొండ తాలూకా పుష్పవలస గ్రామం వద్ద సువర్ణముఖి నదిపై రు. 687 లక్షల వ్యయంతో నిర్మించిన రిజర్వాయర్, దీనికి ఆయకట్టుక్రింద 25 వేల ఎకరాల భూమి వుంది సువర్ణముఖిపై పాలూరు తాలూకా ఐంటముక్కలవద్ద రు. 656 లక్షల వ్యయంతో నిర్మించే రిజర్వాయర్. దీనికి ఆయకట్టుకింద 15 వేల మాగాణి, 20 వేల మెట్ట ఉన్నాయి. నాలూరు తాలూకా సంబర గ్రామంవద్ద గోముఖి నదిపై రిజర్వాయర్‌ను రు. 122 లక్షల ఖర్చుతో నిర్మిస్తారు. దీని ఆయకట్టు కింద 4 వేల ఎకరాలున్నాయి.

పశ్చిమగోదావరిజిల్లాపోలవరం తాలూకా అలివేరు గ్రామంవద్ద జిలేరు పై రు 224 లక్షల ఖర్చుతో నిర్మించే రిజర్వాయర్ దీని ఆయకట్టు 3,500 ఎకరాలుంది.

తూర్పు గోదావరిజిల్లా ఎర్రవరం తాలూకా ఆడతీగెల గ్రామంవద్ద పుడిగెడ్డపై రిజర్వాయర్. దీన్ని రు. 146 80 లక్షల ఖర్చుతో నిర్మించారు. ఆయకట్టు కింద 4 వేల ఎకరాలుంది.

రాయలసీమ ప్రాంతం. చిత్తూరుజిల్లాలో పీలేరు తాలూకా క్రిష్ణాపురం రిజర్వాయర్ స్కీముకు రు. 147 48 లక్షలు ఖర్చవుతుంది. దీనికి మొదటిపంట 5479 ఎకరాల్లో, రెండవ పంట 7502 ఎకరాల్లో వస్తుంది.

కడపజిల్లా రాజంపేట తాలూకా బద్వేల్ గెడ్డవద్ద చెయ్యేరు ప్రాజెక్టుకు రు. 678.14 లక్షలు ఖర్చవుతుంది. ఆయకట్టు కింద కి 1625 ఎకరాలు వస్తాయని తాత్కాలిక అంచనా.

కడపజిల్లా రాజంపేట తాలూకా బద్వేల్ గెడ్డవద్ద చెయ్యేరు ప్రాజెక్టుకు రు. 678.14 లక్షలు ఖర్చవుతుంది. ఆయకట్టు కింద కి 1625 ఎకరాలు వస్తాయని తాత్కాలిక అంచనా.

తెలంగాణా ప్రాంతం ఆదిలాబాదు జిల్లాలో:

ఆదిలాబాద్ తాలూకా కణపా గ్రామంలో పథకాల ప్రాజెక్టు వ్యయం రు 246 లక్షలు. ఆయకట్టు 19,200 ఎకరాలు. ఆసిఫాబాద్ తాలూకా కొత్తగూడెం గ్రామం వద్ద పట్టేడుపై రిజర్వాయరు వ్యయం రు. 920 లక్షలు, ఆయకట్టు 21 వేల ఎకరాలు.

ఖమ్మంజిల్లా కొత్తగూడెం తాలూకా ముక్కమామిడి గ్రామంవద్ద ముక్కమామిడి ప్రాజెక్టువ్యయం రు. 47 లక్షలు, ఆయకట్టు 23 వేల ఎకరాలు.

నాగార్జున తాలూకా పెద్ద మిడిసలేరు గ్రామంవద్ద తలిపేరు - పాడిబాగు ప్రాజెక్టు వ్యయం రు 946 లక్షలు, ఆయకట్టు 19 వేల ఎకరాలు. నాగార్జున తాలూకా ప్రకాశంపల్లి గ్రామంవద్ద గుండ్లవాగుపై రిజర్వాయర్ వ్యయం రు. 65.71 లక్షలు ఆయకట్టు 2 వేలు.

వరంగల్‌జిల్లా మొలుగు తాలూకా సబ్బింహాసాని గ్రామంవద్ద పబ్బాపు వాగుపై రిజర్వాయర్ వ్యయం రు. 124 లక్షలు. ఆయకట్టు 7500 ఎకరాలు.

కరీంనగర్‌జిల్లా మంథెని తాలూకా రుద్రాంగి గ్రామంవద్ద బొగ్గులవాగు ప్రాజెక్టు వ్యయం రు. 90 లక్షలు, ఆయకట్టు 3,200 ఎకరాలు.

నదీజలాలపై ఇటీవలి అంతర్రాష్ట్ర ఒప్పందాలవల్ల సమగ్ర పోలవరం ప్రాజెక్టుపై ప్రభుత్వం ముందుకు సాగేందుకు సాధ్యమయింది. ఇది నల్గొండజిల్లాలో దుర్భిక్ష ప్రాంతాలకూ, అదిలాబాదు జిల్లాలో వాస్తవికతెరకూ తోడ్పడుతుందని అధికార ప్రకటన తెలిపింది.

వెండి, వెనుగంగ, ప్రాణ్హిత, ఇంతవల్లి అంతర్రాష్ట్ర ప్రాజెక్టుల నిర్మాణం అమలును ఈ ఒప్పందం సుగమం చేసిందని తెలిపింది.

పీటి పాయదల విద్యుత్‌కాలు చేపట్టిన మైనర్ ఇరిగేషన్ పథకాల కింద అదనంగా 1667 ఎకరాల్లో నీటి పారుదల అవకాశం కలిగింది.

నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ

అంక్టాడ్ సభను ప్రారంభిస్తూ కెన్యాటా పిలుపు

నైరోబి, మే 5 యీయం

ప్రస్తుత అవకాశాన్ని వినియోగించుకుని నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ స్థాపనకు కృషి చేయాలని వాణిజ్యం అభివృద్ధిపై 4 వ సదస్సు మహాసభ (అంక్టాడ్) కు కెన్యా అధ్యక్షులు జోమో కెన్యాటా విజ్ఞప్తి చేశారు.

1.3 దేశాలనుండి వచ్చిన 3000 మందికి పైగా ప్రతినిధులు ఢాకా పట్టణంలో పర్యటించనున్న ఈ సభ ప్రారంభోత్సవ సందర్భంగా కెన్యాటా కీలక ఆయన ప్రధాన సలహాదారు ప్రసంగం చదివారు.

ఒక నిజమైన కొత్త అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు నైరోబీ ప్రకటనను ఈ మహాసభ రూపొందించగలదని ఆశాభావం ప్రకటించారు.

విశ్వవ్యాపిత సమస్యలకు అవసరార్థకమైన నూతన వైఖరి అవసరం. అంటే వర్ధమాన దేశాల అవసరాల పట్ల అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థ మరింత శ్రద్ధ చూపాలి సామూహిక న్యాయాన్ని కాలరాసే అంతరాలు తొలగించేందుకు పాయం అవసరిందని.

ప్రపంచపంతటా అనేక సరుకులకు ఉత్పత్తి చేసేవారికే ఆ సరుకులు అందవంతగా ధరలు పెరిగిపోవడం అశ్చర్యకరం. ఈ స్థితిలో సరుకుల మార్కెట్‌లను క్రమబద్ధంచేసే కర్యలకై సంప్రదింపుల హర్షం మొదటవంట 1600 ఎకరాలు, రెండవపంట 6,000 ఎకరాలు వస్తాయి

తెలంగాణా ప్రాంతం ఆదిలాబాదు జిల్లాలో:

ఆదిలాబాద్ తాలూకా కణపా గ్రామంలో పథకాల ప్రాజెక్టు వ్యయం రు 246 లక్షలు. ఆయకట్టు 19,200 ఎకరాలు. ఆసిఫాబాద్ తాలూకా కొత్తగూడెం గ్రామం వద్ద పట్టేడుపై రిజర్వాయరు వ్యయం రు. 920 లక్షలు, ఆయకట్టు 21 వేల ఎకరాలు.

ఖమ్మంజిల్లా కొత్తగూడెం తాలూకా ముక్కమామిడి గ్రామంవద్ద ముక్కమామిడి ప్రాజెక్టువ్యయం రు. 47 లక్షలు, ఆయకట్టు 23 వేల ఎకరాలు.

నాగార్జున తాలూకా పెద్ద మిడిసలేరు గ్రామంవద్ద తలిపేరు - పాడిబాగు ప్రాజెక్టు వ్యయం రు 946 లక్షలు, ఆయకట్టు 19 వేల ఎకరాలు. నాగార్జున తాలూకా ప్రకాశంపల్లి గ్రామంవద్ద గుండ్లవాగుపై రిజర్వాయర్ వ్యయం రు. 65.71 లక్షలు ఆయకట్టు 2 వేలు.

వరంగల్‌జిల్లా మొలుగు తాలూకా సబ్బింహాసాని గ్రామంవద్ద పబ్బాపు వాగుపై రిజర్వాయర్ వ్యయం రు. 124 లక్షలు. ఆయకట్టు 7500 ఎకరాలు.

కరీంనగర్‌జిల్లా మంథెని తాలూకా రుద్రాంగి గ్రామంవద్ద బొగ్గులవాగు ప్రాజెక్టు వ్యయం రు. 90 లక్షలు, ఆయకట్టు 3,200 ఎకరాలు.

నదీజలాలపై ఇటీవలి అంతర్రాష్ట్ర ఒప్పందాలవల్ల సమగ్ర పోలవరం ప్రాజెక్టుపై ప్రభుత్వం ముందుకు సాగేందుకు సాధ్యమయింది. ఇది నల్గొండజిల్లాలో దుర్భిక్ష ప్రాంతాలకూ, అదిలాబాదు జిల్లాలో వాస్తవికతెరకూ తోడ్పడుతుందని అధికార ప్రకటన తెలిపింది.

వెండి, వెనుగంగ, ప్రాణ్హిత, ఇంతవల్లి అంతర్రాష్ట్ర ప్రాజెక్టుల నిర్మాణం అమలును ఈ ఒప్పందం సుగమం చేసిందని తెలిపింది.

పీటి పాయదల విద్యుత్‌కాలు చేపట్టిన మైనర్ ఇరిగేషన్ పథకాల కింద అదనంగా 1667 ఎకరాల్లో నీటి పారుదల అవకాశం కలిగింది.

బ్లాక్‌మనీ కోటీశ్వరుడు

మద్రాసు మే 5

గత డిసెంబరు 31 తో ముగిసిన సంవత్సరం అదాయ ప్రకటన పథకం క్రింద ఢిల్లికి చెందిన ఒకడు తనవద్ద రు. 14 కోట్లు గుప్తధనం వున్నట్లు తెలిపాడు.

పేపాలు అందజేసిన 2 55 000మందిలో యితడు అతి పెద్ద గుప్త ధనాధిపతి అని ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు చైర్మన్ శ్రీ ఎస్. ఆర్. మెహతా అన్నారు ఈ విధంగా వెల్లడైన స్వచ్ఛంద అదాయం ప్రకటనల మొత్తం రు 1587 కోట్లకు చేరుకున్నదన్నారు ఈప్రకటనవల్ల 1975-76 లో వసూలైన పన్నుల మొత్తం రు 20వ కోట్లని, ప్రస్తుత సంవత్సరం మరో 40 కోట్ల రూపాయలు వసూలవుతాయని యిదే కాకుండా రు. 50 కోట్లు బాంక్‌లో పెట్టుబడి పెట్టడం జరిగిందని ఆయన అన్నారు

కాంపౌండర్, నర్సు అరెస్టు

తాడేపల్లిగూడెం, మే 6

ఇటీవల యిక్కడ ఒక ప్రయివేటు నర్సింగ్ హోమ్‌కు చెందిన నర్సు కోటా జయలక్ష్మి, కాంపౌండరు నిహెల్, వి. రామారావులను ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. వి. ఎల్. మూర్తి అరెస్టు చేశారు.

ఈ అస్పత్రిలో మరణించిన వరికి పాముకాటు మార్పిడ్కు గర్భ నిర్మిస్తుం చేశారనే నేరారోపణపై వారిని అరెస్టు చేశారు.

మార్తమ్మ ఒక యువకునితో అక్రమ సంబంధంవల్ల గర్భం ధరించిందని, విచ్ఛిన్నానికి ప్రయత్నించగా మృతి చెందినట్లు తెలుస్తుంది. ఆమె శవాన్ని ఇటీవల తహసీల్దారు శ్రీ నీలకంఠరావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మూర్తి, స్థానిక ప్రభుత్వ వైద్యులు శ్రీ సంజీవరావుల వెలికి తీయించారు

ఈ కేసులో పాత్రధారిని మాఫీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపణలపై గొర్రెల తాలూకు. వారుకి అప్పారావు, పండుసుబ్బారావులను అరెస్టు చేశారు. అనంతరం స్థానిక అడిషనల్ జ్యూడియల్ మజిస్ట్రేటు వారిని రిమాండుకు పంపారు. ముద్దాయిలుగా భావించబడుతున్న గొర్రెల అప్పారావు గొర్రెకోటయ్యలను ఇదివరకు పోలీసులు అరెస్టుచేసి బెయిలుపై విడుదల చేశారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది. (వి.వి.)

మన మునిసిపాలిటీలు — 17

ఆసియాలోకెల్లా పెద్ద సుగర్ ఫ్యాక్టరీతో అభివృద్ధి పథాన పురోగమిస్తున్న బోధన్

(విశాలాంధ్ర విలేకరి)

అరాదు కాలములో బోధన్ పేరు "ఏకచక్రపురము" అని ప్రఖ్యాతి వహించెను. ముడి క్షత్రియ నిర్మూలనము గావించి, మిగిలిన క్షత్రియులతో క్షత్రియేతరులకు బాధలు రాకుండా, ఈ పురములో ఒక చక్రములో రక్షించారని అందువల్ల ఏకచక్రపురముగా వర్ధిల్లినది కాలక్రమేణ ఈ ఏకచక్రపురము బహుధాన్య పురముగా, మరికొంత కాలమునకు 'బహూదన్'గా మారి ప్రస్తుతము "బోధన్"గా వ్యవహరింపబడుచున్నది.

ఇక్కడ అష్టతీర్థములు అ కాలములో ప్రఖ్యాతి గాంచినవి. అవి (1) ధర్మతీర్థము 2) భీమతీర్థము (3 కాళీక తీర్థము (4) చక్ర తీర్థము (5) దైవత తీర్థము (6) పాండవ తీర్థము (7) హరిద్ర తీర్థము (8) దుగ్ధ తీర్థము ఈ ఎనిమిదు తీర్థములు ఏకచక్రనగర మహాత్మ్యము అను అనుద్రిత గ్రంథములో దేవనారి లిపిలో వున్నవి కాలక్రమేణ ఆ తీర్థములు భీముని గుండ్లవద్దనున్న చిన్న చెరువు, బెల్లూరి చెరువు, దెక్కి చెరువు దొడ్డాల్ చెరువు, పాంజా చెరువు, హర్దినాడు, దుద్వాల్ చెరువుగా నిలువబడుచున్నవి- ధర్మతీర్థము హరించుకుపోయి బస్‌స్టాండ్ ఏరియాలో విశాల గృహములు నిర్మింపబడినవి.

ఈ పట్టణమునకు దక్షిణమున, పశ్చిమమున పర్యటనాలు ప్రవహించుచున్నవి ఈ పట్టణములో అనేక ప్రాచీన వనిచేశారు. ముస్లిం దర్గాలు కలవు. అట్టి ఆలయములలో అతి ప్రాచీనమయిన "ఏకేశ్వర మందిరము" ప్రసిద్ధి గాంచిన శివ మందిరము. ఈ మందిరము పురాతన ప్రాకారమును పునరుద్ధరణ చేయవాండగా; వింటి నామ నంగర పొవ్యవద్య అమాబాస్య మహోదయ పర్వమున ఏగలి 12 గంటలకు భూగర్భమునుండి బయట పడినది (7.2.1959) ఇది కాక శిథిలావస్థలో వున్న మూడు స్వర్ణభమల ప్రదేశము. ఇక్కడి యింకా పరిశోధనలు జరిపిన గుప్తధనాలు కాలపు సంస్కృతి బయల్పడగలనని కోందరు చరిత్రకారుల భావన.

1352 లో మొదటిసారిగా బోధన్ మునిసిపాలిటీ ఏర్పడినపుడు శ్రీ గుడుదాసరావు డిప్యూటీ కలెక్టరు చైర్మన్‌గా వుండిరి. 1952 లో ఎన్నికలు జరిగి, శ్రీ వెంకటరావు అడ్వకేట్ ప్రథమ చైర్మన్‌గా ఎన్నుకొనబడి శ్రీ గుడుదాసరావు నుండి చార్జి తీసుకొని 1955 వరకు చైర్మన్‌గా పట్టణాభివృద్ధికి ఎంతో కృషి చేశారు, అటు పిమ్మట శ్రీ ఎం. శ్రీనివాసరావు శ్రీ అజీజ్ ఖాన్ (అడ్వకేట్), శ్రీ వెంకటరావు (అడ్వకేట్), శ్రీ పండిత శివలింగం, శ్రీ రాధనులు, శ్రీ యోగిరాజవైద్య శ్రీ పోచంకర రాజేంద్ర పడియార్, శ్రీ వి. ఆర్. రెడ్డి, శ్రీ విఠల్‌రావు (అడ్వకేట్) చైర్మన్ లుగా పని చేసి పట్టణ అభివృద్ధికి తీవ్ర కృషి సలిపిరి. 1967 లో జరిగిన ఎన్నికలలోగెలుపొందిన ఈ మునిసిపాలిటీకి ఎన్నికైనతొలికమ్యూనిస్టుపక్షపు శ్రీ వేమూరి బాలయ్య, యశోధరలు.

1974 వ సంవత్సరపు జనాభా లెక్కలనుసరించి ఈ పట్టణ జనాభా 37,541 (పురుషులు 19,370, స్త్రీలు 18,171) ఈ మునిసిపాలిటీ 20 వార్డులుగా విభజింపబడింది, కౌన్సిలర్లు ఉన్నారు.

ఆదాయ వ్యయములు

1975-76 సంవత్సరపు బడ్జెట్ అంచనాప్రకారం ఈ మునిసిపాలిటీ ఆదాయము రు. 9,35,631 వ్యయము రు. 8,86,797. ఇందువల్లన అభివృద్ధి పనులకు రు. 2,70,000 శేషం మిగులబడినది.

మునిసిపాలిటీ ఆదాయము పెంచుటకు అస్తిపన్ను రేటును 75-76 సం॥ 2వ భాగము నుండి పెంచిరి. యిది కాక బస్‌స్టాండ్ ఏరియాలో 90 వేల అద్దెతో షాపింగ్ సెంటర్ నిర్మాణమునకు ప్రభుత్వములు జరుగుతున్నది. తెలంగాణములోని వివిధ జిల్లాలకు ముసిసిపాలిటీలలో యింత విశాలమైన ఖాళీ స్థలములున్న మునిసిపాలిటీ మరొకటిలేదు అట్టి ఖాళీస్థలములలో వేలాది విద్యార్థులు సంవత్సరాల తరబడి నుండి నివశించుచున్నారు. ఈ స్థలము కేటాయింపుకు పేదలు గుడిసెల పంపుము ద్వారా సంపుటిలైమై ఎన్ని ప్రయత్నములు చేసినను లభించుటలేదు. ఆ స్థలములను వారికి కేటాయించిన వారికి యిస్తు, మునిసిపాలిటికి ఆదాయము లభించుటయేగాక, న్యాయవిరుద్ధ పద్ధతుల ఆక్రమణ నివారణ కొనగలదు. ఈ విషయములో యిప్పటికైనా పురోపాలక సంఘ సంచాలకులు అమాత్యులు కదలి శ్రద్ధ తీసుకొని నిర్ణయము తీసుకున్న ఈ మునిసిపాలిటీని పదవు వంకల స్థితిలోనుండి తొలగించుటయేగాక త్రిపురి ఇందిరాగాంధి 24 సూత్రముల పథకమును పాటించినట్లు కాగలదు.

నిజాం సుగర్ ఫ్యాక్టరీ

అసియాలో కెల్లా, పెద్దదగు నిజాం సుగర్ ఫ్యాక్టరీ ఈ మునిసిపల్ ఏరియాలో వుండుట ఈ పట్టణ గర్వకారణము. ఫ్యాక్టరీ ఆవరణలో సదర్యాధులవారి అర్కిహారీ ఫ్యాక్టరీ, కోళ్ళ, పశువుల ఆహార

శ్రీ యస్. రాఘవేంద్రరావు
కమీషనర్ & స్పెషల్ ఆఫీసర్

తయారీలు కలవు. పై పరిశ్రమలకు అనుబంధ పరిశ్రమలు ప్రభుత్వ మే యిక్కడ ప్రోత్సహించిన, పట్టణ విద్యార్థుల ఉద్యోగ నివారణ, మునిసిపాలిట

ప్రభుత్వోద్యోగాలకు గరిష్ట వయసు 34 సంవత్సరాలు

ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు శ్రీ అంజయ్య వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మే 5

ప్రభుత్వ ఉద్యోగాల గరిష్ట వయస్సు 34 సంవత్సరాలుగా నిర్ణయించే ప్రతిపాదన ప్రభుత్వం ముందున్నదని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి శ్రీ టి. అంజయ్య వెల్లడించారు.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వోద్యోగాలకు గరిష్ట వయోపరిమితి 28 సంవత్సరాలు.

మొన్నిక్కడిలుమీద పేదలనిమారాలకు, వెనుకబడిన వర్గాలవారికి ఇంజినీరింగ్ అప్రెంటిస్‌షిప్‌లు ఇచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి ప్రసంగిస్తూ పైవిషయాన్ని తెలియజేశారు.

యువతరాన్ని ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యను ప్రస్తావిస్తూ శ్రీ అంజయ్య నిరుద్యోగులుగా వున్న యువకులకు వయోపరిమితి పెంచు కొంత సంతృప్తిని కలిగిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సభకు శ్రీ యస్. యాదగిరి అధ్యక్షత వహించారు.

చక్కెర డైరెక్టుగా ఎస్. చక్రవర్తి

హైదరాబాద్, మే 5

సహకార సంఘాల ఆడిటర్ రిజిస్ట్రారు, చక్కెర డైరెక్టరు శ్రీ గులామ్ జిలానీ ఎస్సీ మధ్యలోనే వ్యక్తిగత కారణాల వల్ల (ప్రభుత్వ సలహాదారు, వాణిజ్య శాఖ డిప్యూటీ కార్యదర్శి) శ్రీ ఎస్. చక్రవర్తికి అదనపు బాధ్యతలుగా, సహకార సంఘాల అదనపు రిజిస్ట్రారుగా, చక్కెర డైరెక్టరుగా నియమించారు.

ప్రభుత్వ ఆడిటులు, గ్రామీణ అభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. సుబ్బారెడ్డి గత నెల 23 న రిటైరైన పరిణామంగా ప్రభుత్వ అదనపు శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ వి. రామలింగేశ్వరరావు ఆడిటులు, గ్రామీణ అభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శిగా నియమించారు.

రాంపి వలసలో విద్యుదీకరణకు ప్రారంభోత్సవం

(విశాలాంధ్ర విలేకరి)

శ్రీకాకుళం, మే 5

పాతపట్నం తాలూకా రాంపి వలస గ్రామంలో విద్యుదీకరణను ఈనెల 9వ తేదీన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ ఎస్. జక్కయ్యదొర ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా శ్రీ లక్ష్మణదొర ప్రసంగిస్తూ కష్టపడి పనిచేసి పథకం క్రింద తన తాలూకాలోని 64 గ్రామాలను ఈ మాసం చివరినాటికి విద్యుదీకరణ చేయటం జరుగుతుందన్నారు.

పంచాయతీల ఆదాయాలను పెంచేందుకై పెద్దపులలో చేపల పెంపకానికి, చెరువు గట్లపై పండ్లచెట్లను పెంచేందుకై గ్రామ పంచాయతీలకు రుణాలను కల్పిస్తుంటున్నారు.

పారదర్శకతసమితి మాజీ అధ్యక్షులు శ్రీ డి. జానకిరావు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీలంకతో సమస్యలు లేవని చావన్

న్యూఢిల్లి, మే 5

భారత శ్రీలంకలమధ్య అనవసరంగా ఉన్న సమస్య లేమీ లేవని విదేశాంగశాఖ మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

శ్రీ కంకరరావు పావలా అడిగిన అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

శ్రీ లంకలో నివసించే భారతీయులతో చా, భద్రతాభావం నెలకొల్పిన సమస్య, అలాగే సముద్రతీర సరిహద్దు సమస్య, కచ్చతీవు సమస్యలన్నీ ప్రస్తావించబడ్డాయని ఆయన అన్నారు.

గత సంవత్సరం డిసెంబరు అఖిలభారతీయ బౌద్ధ ప్రతినిధుల సమావేశం తరువాత శ్రీలంక ప్రభుత్వం ఆహ్వానం మేరకు ఆ దేశంలో పర్యటించిన విషయాన్ని ఆయన తెలిపారు.

పోతే శ్రీలంక ప్రభుత్వం ఆహ్వానం మేరకు ఆ దేశంలో పర్యటించిన విషయాన్ని ఆయన తెలిపారు.

భారత్, సోవియట్‌ల మధ్య ప్రోస్పెక్టర్ లింక్

అధ్యయనం పూర్తి

న్యూఢిల్లి, మే 5

భారత, సోవియట్ యూనియన్‌ల మధ్య ప్రోస్పెక్టర్ లింక్ నిర్వహణకు గల అవకాశాలను పరిశీలించే అధ్యయన బృందం కార్యక్రమం పూర్తయింది.

ఈ నెల 13 నాటికి లింక్ నిర్వాహణ పూర్తవుతుందని ఇందుకుగాను ఇరు దేశాల అధ్యక్షులు కార్యవర్గాలు అంతమవా. "లింక్" ఏర్పాటయ్యాక జాతీయకరణం లేని క్రింది స్థాయి పారిశ్రామిక సంస్థలు మధ్య కూడా కమ్యూనికేషన్ సంకేతాలు నడుస్తాయి.

విశాఖ జిల్లాలో చర్మ సేకరణకేంద్రం

విశాఖపట్నం, మే 5

విశాఖపట్నం జిల్లాలోని నర్సీపట్నం వద్ద కాసి, పట్నంలో వద్ద కాసి రు. 2 లక్షల అంచనాతో వ్యక్త అంతుపుల చర్మ సేకరణ కేంద్రాన్ని ఈ సంవత్సరం నిర్వాణ చేయనున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ కెమికల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

చర్మకారులకు రుణాలు

విశాఖపట్టణంలోని చర్మకారులకుస్వయం ఉపాధిపథకం క్రింద జాతీయ బ్యాంకులు రూ. 10 వేల సహాయాలు రుణం మంజూరు చేశాయి.

పత్తుపల్లిలో ఎరువుల గోదాన్లు దగ్ధం

విజయవాడ, మే 5

మచిలీపట్నానికి 20 కిలోమీటర్ల దూరాన వోలి పత్తుపల్లిలో పేటి ఉపయోగం లేకపోయిన ఎరువుల గోదాన్లలో పెద్ద అగ్ని ప్రమాదం సంభవించింది.

మచిలీ రు. 4 లక్షలకు పైగా నష్టం జరిగివుండవచ్చునని అంచనా.

ఇందేశ, గుడివాడలలోని అగ్నిమాపక శాఖల నుండి దళాలు వెళ్ళి మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాయని, ఇంకా వివరాలు అందలేదని ప్రాంతీయ అగ్నిమాపక దళ అధికారి శ్రీ వి. శ్రీరాములు నాయక్ నేడిక్కడ వెల్లడించారు. (వి.వి.)

ముఖ్యమంత్రి

(1వ పేజీ తరువాయి)

పేదలకు స్వాగతం చెబుతూ మంత్రి పైవిధంగా అన్నారు.

అధిక దిగుబడినిచ్చే వరి వంగడాల ప్రయోగాలకు సంబంధించిన కొన్ని పథకాలను కేంద్రాన్ని కోరినట్లు ఆయన తెలిపారు.

గత నాలుగేళ్ళుగా రాష్ట్రం పురోభివృద్ధి గణనీయమైన అభివృద్ధి సాధించిన గత సంవత్సరం 1974-75 అంటే 61.18 లక్షల టన్నుల నుండి 76-77 సంవత్సరంలో ఇంకా రెండవ పంటకాలానికి అంచనా పోయి సుమారుగా 3.29 లక్షల టన్నుల ధాన్యం పుష్కలంగా ఉత్పత్తి చేయగలిగామన్నారు.

అయితే రాష్ట్ర వ్యవసాయశాఖ, పరిశోధన విభాగం, జిల్లా అధికారులు కృషివల్ల అయిన అభినందించారు.

శ్రీ శివదాసన్

రాని పంటలలో పత్తి పంట గోదావరి జిల్లా అంతటాకాక మిగిలి ఛానుంపు తత్పత్తి చేయగలిగిందని, కృష్ణా, గుంటూరు జిల్లాలలో పరిమిత ఉత్పత్తి చేయగలిగినవి అన్నారు.

రాష్ట్రంలో కొన్ని జిల్లాలో 'లింక్' తక్కువగా వుందని, దాని విషయమై రైతు అంతా పరిశీలన సూచనలు ఇవ్వవలసిందిగా అధికారులను కోరారు.

వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ టి. ఎస్. ఆర్. రావు వందన సమర్పణ చేశారు.

మృతి

(1వ పేజీ తరువాయి)

జడీలు జన్నాపరెడ్డి వెంకటస్వామి (ప్రభుత్వకవి పద్మ (కర్ణాంధ్ర) పాటిచారు.

నేటి రాత్రి ఆయన పోతికాయానికి అంత్యక్రియలు జరుగుతాయి.

ఆయన 1902 జులై 15 న రాజమండ్రిలో జన్మించారు.

రాజమండ్రి కాలేజీలో పట్టా పుచ్చుకున్న తరువాత సుధాను లా కాలేజీలో లా డిగ్రీ తీసుకున్నారు.

1918 లో సుధాను హైకోర్టు అడ్వొకేట్‌గా న్యాయవాది వృత్తి ప్రారంభించారు.

ఇరవై ఏళ్ళ అనంతరం అంటే 1948 లో సుధాను హైకోర్టు జడ్జిగా నియమించబడారు. ఆంధ్ర రాష్ట్రం ఆవతరణనవకు ఆయన ఆ పదవిలో కొనసాగారు.

1956 జనవరి 31 నుంచి 1966 జూన్ 2 వరకు సుప్రీంకోర్టు జడ్జిగా పని చేశారు.

1966 జూన్ 2వ తేదీన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవి స్వీకరించారు.

రాష్ట్రపతి పదవికి పోటీచేయడానికి సమ ఆయన 1967 ఏప్రిల్ 11 న ఆ పదవికి రాజీనామా చేశారు.

సుధాను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన శ్రీ వి. రామస్వామి శ్రీ కోకా సుబ్బారావుకు బాధపడిరది.

రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ సౌర్వభౌమం మహాసేత

హైదరాబాద్, మే 6

శ్రీ సుబ్బారావు సృతికి సంతాప సూచకంగా రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ కార్యాలయాన్ని నేడు మూసివేశారు.

రైతుకు గిట్టుబాటు దర ఇస్తే ధ్రవ్యోల్బణం పెరగబోదు

పశ్చిమ గోదావరి జిల్లా రైతు మహాసభలో శ్రీ వై. వి. కృష్ణారావు స్పష్టీకరణ

తాడేపల్లి గూడెం, మే 5

రైతులు ఉత్పత్తులకు ఎక్కువ వరలు గిట్టితే ధ్రవ్యోల్బణం వస్తుందనీ, దరలు పెరుగుతాయనీ చెప్పడం సబబుకాదని ప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు శ్రీ వై. వి. కృష్ణారావు నేడిక్కడ అన్నారు.

ముదినేపల్లి ఆడిటోరియంలో జరుగుతున్న పశ్చిమ గోదావరిజిల్లా 2 వ రైతు సంఘం 14 వ మహాసభను అయన ప్రారంభించారు.

జిల్లా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ మూడిలిశెట్టి సత్యం సభకు అధ్యక్షత వహించారు.

అటు వ్యవసాయ పెట్టుబడులు పెరిగి, అధిక వస్తువుల భారంతో సంగిపోతున్న రైతుకు గిట్టుబాటు ధర లేక సతమతమవుతూ పోతున్నాడని శ్రీ కృష్ణారావు చెప్పారు.

ప్రజాశక్తి సంఘటితమైతేనే, పెట్టుబడిదారీ అధిక వేత్తలంతా వస్తువులు పెంచాలంటూ ప్రయత్నాలకి సహకరించడం మంచిది కాదు.

వస్తువుల విలువ దరల నిర్ణయంతో కాస్తయి వినాశమయ్యే పరిస్థితి, రైతులు ఆత్మాభిమానంతో బతికే స్థితి పోతుంది. పెట్టుబడిదారు దుకాణాలకి కార్పొరేషన్ల దోపిడీలో రైతు నలిగి పోతున్నాడు.

ఈ స్థితినుండి విముక్తి కావాలంటే రైతాంగం రాజకీయ విధానాలు మార్చుకుని సత్యం పేదకష్ట సమీకృతులై కొత్త పరిణామాలకు పోరాటం సాగించాలన్నారు.

పేదకష్ట స్థానిక కార్యదర్శి శ్రీ తాటి ఆంజనేయులు, ప్రదేశ్ కార్యదర్శి శ్రీ కోండ్రు సుబ్బారావు (ఎం ఎల్.సి) ప్రదేశ్ రైతుసంఘ నాయకులు శ్రీయుతులు పిల్లుపల్లి వెంకటేశ్వర్లు సంఘ అప్పారావు, ఇతరులూ సుబ్బరాజు ఉన్నారు.

మొదట రైతుసంఘ పతాకావిష్కరణ సందర్భంగా శ్రీ పంత అప్పారావు ప్రసంగించారు. రైతులు, వ్యవసాయ కార్మికులు సిద్ధపడితేనే దోపిడీలో వికటిపోతున్నారని గ్రామ గ్రామానా సంఘ నిర్మాణం లేనిదే ఈ దోపిడీపై పోరాటం సాధ్యంకాదనీ చెప్పారు.

సభలో శ్రీ తాటిఆంజనేయులు ప్రసంగిస్తూ రైతాంగం గురించి శ్రీ వై. వి. కృష్ణారావు చెప్పిన అంశాలతో విభేదిస్తున్నామనీ నేటి పరిస్థితులకి రైతాంగం వ్యవసాయ కార్మికులు సమైక్యంగా ముందుకు కదలాలని చెప్పారు. రేపటికి పెట్రోలు వంటి రైతులపై వస్తువుల భారం గిట్టుబాటు ధర లేకపోవడం దేశ శ్రేయస్సుకే మంచిది కాదన్నారు.

పోరాటంలో సభ సంఘాన తీర్మానాలు ఆమోదించింది. ఆదుకు లక్ష్మీనర్సింహారెడ్డి, సన్నపనేని జనార్దనరావు, నేమాలి పనిమ్మయ్య రాజకీయ తోపాటు రాయించింది.

వెండికలశాపావు యంజనానికి శిక్ష

మచిలీపట్నం, మే 5

గుడివాడలోని మడికలిపాపుకు చెందిన ఒక యజమాని డ్రైవరును చెందిన నిమిత్తానికి, అర్థరాత్రి నిల్వ అనుకుంటూ అమ్మివేసినందుకుగాను ఫస్టు అడిషనల్ జూడిషియల్ మజిస్ట్రేట్ శ్రీ జ్ఞా. యం ఎ రత్నాయి రు. 300 పెనాల్టి విధించారు.

ఇంకేగాక, మామూలు జాతావరణంలో ఎ టి యస్. అదితరాలను పుంచినందుకు గాను రు. 50 ఇను జరిమానా అయిన విధించారు.

దరాను పాల్పడినందుకుగాను 84 నెలలు జైలు శిక్ష విధించారు.

స్టేట్ బ్యాంకుచే బలహీనవర్గాలకు రుణాలు

విజయవాడలో

విజయవాడ, మే 5

ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమం 1 లక్ష విజయవాడకు చెందిన స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా ప్రధాన ప్రాంతంలో 17,400 మందికి ఆర్థిక సహాయాన్ని పంపిణీలు ప్రాంతంలోని పారిశ్రామికులు తయారుచేసిన శిక్ష మంజికి నేడు అందజేశారు.

ఈ ప్రాంతి యిచేటి వివిధ బలహీన వర్గాలకు చెందిన 66 మందికి (నిరుద్యోగులు, కూలీలు, చేతి దుకాణాలు, రిక్షా ట్రాన్సపోర్టుకి చెందినవారు, నాయీ బ్రాహ్మణులు) రు. 46,500 మేరకు ఆర్థిక సహాయాన్నందించింది.

వ్యవసాయరంగానికి సంబంధించి పాడి పశువుల కొనుగోలు నిమిత్తం రు. 50 వేల మేరకు 10 మందికి రుణాలను మంజూరు చేసింది. షరతు రు 1.25 లక్షలను పట్టణంలోనున్న చుట్టుపట్ల నివసిస్తున్న 70 మందికి పైగా అల్పాలకు పంపిణీ చేయనున్నది.

మోటారు సైకిళ్ళు, మహిళలు కుట్టుమిషన్లను కొనుగోలు చేయడానికి నిమిత్తం రు. 1 లక్ష మేర రుణాలను మంజూరు చేయడానికి కూడా నిర్ణయించింది.

వెస్టిండీస్ మహిళా క్రికెట్ జట్టు భారత్ పర్యటన

కలకత్తా, మే 5

16 మంది సభ్యులతో వెస్టిండీస్ మహిళా క్రికెట్ జట్టు భారతదేశంలో అక్టోబరు 11 నుండి పర్యటిస్తుందని భారత మహిళా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ మహేంద్రకుమార్ శర్మ నేడు తెలిపారు.

తమిళనాడు అడుగుజాడలో శ్రీ సుబ్రహ్మణ్యం పోటీ

న్యూఢిల్లి, మే 5

రాష్ట్రాలకి సరిహద్దులు విధించిన ముఖ్య వస్తువులపైన తమిళనాడు గవర్నర్ సహకారంతో, అన్నాడిఎంకెతోనేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం రెండు గంటలకు పైగా సంభాషణలు జరిపారు.

ఈ వస్తువులు రెట్టింపుగా కొనసాగుతాయి. ముఖ్యమైన అభివృద్ధి సహకారాలు సంబంధించి ప్రత్యేకంగా వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్శక్తి, నెయ్యనడిగిన తమిళనాడు సమైక్యం సహకారపూర్వక చర్యలు జరుపుకోవలసి భావించబడుతుంది. తమిళనాడులోని కడపు సహకార కార్యక్రమంపై కూడా ఆయన సంప్రదింపులు జరుపుతారు.

ఒరిస్సా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిచే నిర్బంధ పదవీ విరమణ

భువనేశ్వర్, మే 5

ఒరిస్సా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. యస్. మాథ్యూస్ రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధంగా పదవీ విరమణ చేయించినట్లుగా అధికారయుతంగా తెలియవచ్చింది.

ఆయన పదవీ విరమణ వయస్సు 58 సంవత్సరాలు పూర్తి.

ఆకాశవాణి సంగీత పోటీలు

విజయవాడ, మే 5

యువ కళాకారులలో సంగీతాన్ని ప్రోత్సహించేందుకై ఆల్ ఇండియా రేడియో ప్రతి సంవత్సరం కూడా సంగీత పోటీలను నిర్వహిస్తుంది. ఈ పోటీలు రెండు దశలలో జరుగుతాయి

ప్రాథమిక పోటీలు స్థానిక ఆల్ ఇండియా రేడియో కేంద్రాలలో జరుగుతాయి. తుది పోటీలు న్యూఢిల్లి, హైదరాబాద్ రేడియో కేంద్రాలలో హిందూస్థానీ, కర్నాటక సంగీతాలలో జరుగుతాయి

ఇందులో పాల్గొనే అభ్యర్థులు 1976 జూలై 19 నాటికి 18-24 సంవత్సరాలమధ్య వయస్సుగలవారు ఈ పోటీలలో పాల్గొనేవారు ఆకాశవాణిలో మ్యూజిక్ కమిటీలలో అర్హత కలిగి ఉండరాదు

పోటీలు గాత్ర సంగీతం, శాస్త్రీయ, లలిత శాస్త్రీయ, లలిత సంగీతం, వాద్య సంగీతం! శాస్త్రీయ లలిత సంగీతం, వ్యాఖ్యానం

ప్రాథమిక పోటీలు స్థానిక ఆకాశవాణి కేంద్రాలలో జూలై 19 నుండి 31 వ తేదీ వరకు జరుగుతాయి ప్రాథమిక పోటీలలో గెలుపొందిన అభ్యర్థుల రికార్డింగులు తుది పోటీకి సంపంపబడతాయి తుది పోటీలలో గెలుపొందినవారికి బహుమతి ప్రదానం చేస్తారు పోటీలలో పాల్గొనేవారు స్థానిక ఆకాశవాణి కేంద్రానికి ప్రాంత దరఖాస్తు పారం పంపవచ్చును

చిరునామా: స్టేషన్ డైరెక్టర్, ఆకాశవాణి విజయవాడ

దరఖాస్తు పారంలను జూలై 1 వ తేదీ నాటికి అందజేయాలి.

హోటల్ రేట్లు తగ్గుదల

ఇత్తెందు, మే 5

ఇత్తెందు తాలూకా కమ్యూనిస్టు సమితి పక్షాన మేరకు తాలూకా తహసీల్దార్ ఇత్తెందులోని హోటల్ యజమానుల సమావేశాన్ని ఏర్పాటు చేసి హోటల్ రేట్లను తగ్గించడానికి నిర్ణయించారు.

టోకానికి 20 పైసలు, చిల్లరకానికి 5 పైసలు తగ్గించడానికి యజమానులు అంగీకరించారు. (వి. వి.)

రాష్ట్రాల్లో అభివృద్ధి నిరోధకుల ఉగ్రవాదుల విచ్ఛిన్నకర చర్యలు

లోక్‌సభలో హోం మంత్రి వివరణ

న్యూఢిల్లి, మే 5

జమ్మూకశ్మీర్ సహా రాష్ట్రాలలో కొన్ని రాష్ట్రాలలో జరిగిందని హోంమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి లోక్‌సభలో వెల్లడించారు.

శ్రీ భోగేంద్రఝా లిఖిత పూర్వక సమాధానమిస్తూ ప్రజాస్వామ్యవ్యవస్థ ఈ పరిణామాలు సంబంధించిన సమాచారాలు తెలుపడం ఎలాంటి సమంజసం కాదు పుడుచేరి అయిన తెలిపారు

అలాంటి విధ్వంసకర కార్యకలాపాలను వ్యతిరేకంగా తీసుకున్న చర్యల గురించి ప్రస్తావించగా అలాంటి కార్యకలాపాలు జరుగుతున్న ప్రాంతాలలో పోలీసు వ్యవస్థను పటిష్టం చేయడం జరగడమేగాక పరిశీలనలోనున్న ఉగ్రవాదులను, విచ్ఛిన్నకర శక్తులను పట్టుకోవడానికి తీవ్రంగాకృషి చేయడం జరుగుతున్నదని శ్రీ రెడ్డి చెప్పారు.

అంతకు ముందు హోం శాఖ సహాయ మంత్రి శ్రీ కేం మహేశ్వరి శ్రీ అపి. యస్. దాటియాకు సమాధానమిస్తూ, తమ ఏడాది రాష్ట్రాలకు పంపబడిందని రెండు కేసులను సి బి ఐ చేపట్టిందని, అందులో ఒకటి సూరత్‌లో ప్రేమదాసు సభ్యులు సబ్జెక్టుదానికి సంబంధించినది, రెండవది గత జనవరిలో లక్నోలో ఒక బాలిక హత్యకు సంబంధించినదని చెప్పారు.

1978 నాటికి భూ పరిశీలన ఉపగ్రహం

లోక్‌సభలో ప్రధాని వెల్లడి

న్యూఢిల్లి, మే 5

1978 లో భూపరిశీలన ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సన్నాహాలు చేసిందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ లోక్‌సభలో అన్నారు.

ఈ ఉపగ్రహం అర్థగోళపు మూడు రూపు పని దీని బరువు 400 కిలోలకు పైగాను రెండు కెమెరాలు కలిగి వుంటుందని అయిన అన్నారు

